నవతరం
తెలంగాణ రౌండప్
బుధవారం, డిసెంబరు 28, 2022 పేజీలు :6

## పొలం దున్నిన రైతు ఎర్రబెల్లి దయాకర్‌రావు


పొలంలో ఎడ్లను అయిచ్చారు.. నడుం వంచి నాట్లు వేశారు

రైతు బిడ్డ పొలాన్ని చూస్తే మురుస్తాడు... వ్యవసాయం చూస్తే ఉరకలేస్తాడు...

తోటోళ్లు పొలం పనులు చేస్తుంటే తను ఆగలేడు. ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్రానికి మంత్రి అయినా... రైతుకు బిడ్డే



6లో



# దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా

ఇందిరా సాగర్ ప్రాజెక్టు భూములను కబ్జా చేసిన భూస్వామి

**సర్వే నెంబర్లకు, జిపిఎస్ లొకేషన్ భూములకు సంబంధం లేనట్లు తప్పుడు రికార్డులతో కబ్జా**

**సుమారు 40 ఎకరాల ప్రభుత్వ భూమిలోని మామిడి టేకు మొక్కలను నరికి మూడు కోట్ల రూపాయలకు అమ్ముకుని,సొమ్ము చేసుకున్న వైనం**

**తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం**

అశ్వారావుపేట డిసెంబర్ 26 (నవతరం) : ఆయకట్టు కింద పంట పొలాలకు నీరు అందించే సదుద్దేశంతో ప్రభుత్వం ఇందిరా సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన భూములను రైతుల దగ్గర నుండి సేకరించి నష్టపరిహారంగా వారి భూములకు, పంటలకు లక్షల్లో, సొమ్ము చెల్లించి ఆయా భూములను స్వాధీన పరుచుకున్నది. రోజులు గడుస్తున్న కొద్ది ఆ భూముల్లో ఉన్న మామిడి చెట్ల నుండి వచ్చే ప్రభుత్వ ఫలసాయాన్ని కొందరు దోపిడీ చేస్తుంటే ఆ పంటను స్వాధీనం చేసుకొని, వారిపై కేసులు కూడా నమోదు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఆ భూముల జాడ తెలియడం లేదనే వింత సమాచారం వెలుగులోకి వచ్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం, తిరుమల కుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని బండారు గుంపు గ్రామ సమీపంలో ఉన్న ఇందిరా సాగర్ ప్రాజెక్టు భూమిలో సర్వే నెంబర్లకు, భూమి జిపిఎస్ లొకేషన్ కు సంబంధం లేదని చూపుతూ, తప్పుడు డాక్యుమెంటరీ తయారు చేసి ఆ భూములను కబ్జా చేసిన ఓ బడా రైతు ప్రస్తుతం అట్టి ప్రభుత్వ భూమిలోనీ మామిడి, టేకు చెట్లను నరికి అమ్మేసుకుని కోట్లలో సొమ్ము చేసుకున్నదే కాక మరల జామాయిల్ సాగు చేస్తున్నట్లు సమాచారం. 631 సర్వే నెంబర్లో , కొన్ని బై నెంబర్లు సుమారు 40 ఎకరాల విస్తీర్ణం గల భూమికి ఓ బడా రైతు రుద్రమకోట ఆర్ఆర్ ప్యాకేజీ కింద నష్టపరిహారం తీసుకుని కూడా, ప్రభుత్వానికి చెందిన మామిడి టేకు చెట్లను నరికి అమ్మేసుకుని కోట్లలో సొమ్ము చేసుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ ఖజానాను ఇంత దారుణంగా కబ్జాదారు, దళారిగా మారిన బడా రైతు దోపిడీ చేసి అనుభవిస్తుంటే, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పై ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.ఇందిరా సాగర్ ప్రాజెక్టు భూములను ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి కూడా ఇంకా స్వాధీనం చేసుకోక పోవడంపై ప్రజలకు అశ్వరావుపేట నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు సమాచారం. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని, కబ్జాదారు,దళారిగా మారిన ఆ రైతు వద్దనున్న భూములను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ ఖజానాకు రక్షణ కల్పించాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

# ఆదర్శం ఆ పోస్ట్‌మ్యాన్



**సార్ పోస్ట్ అంటూ పలకరింపు**

**పలువురి మన్ననలు పొందుతున్న పోస్ట్ మ్యాన్ భద్రయ్య చారి**

**పెద్దవంగర, డిసెంబర్ 26 (నవతరం)**

మెరిసిన తెల్లని తల.. సోడాబుడ్డి కళ్ళద్దాలు.. చెవిలో పెన్ను ..కాకి దుస్తులు ధరించి పొద్దున్నే ఆ గ్రామంలో వాలిపోతాడు. చేతిలో సంచి పట్టుకొని వారంలో ఏడు రోజులు గ్రామంలో ప్రతి వీధినంత మేల్కొల్పుతాడు. ఇంటిముందు కూర్చొని ఎదురుచూసే ముసలి అవ్వ మొదలుకొని వ్యాపారి, ఉద్యోగి, నిరుద్యోగి, యువతి యువకులతో పాటు ప్రతి ఒక్కరికి ఉత్తరాలు అందజేస్తున్నాడు. వయోభారం మీద పడిన కాలం అప్డేట్ అయినా చిరునవ్వులతో పలకరిస్తూ ఉత్తరాలు అందజేస్తున్నారు. రిటైర్డ్ మెంటుకు చేరువై గ్రామ వాసుల మన్ననలు చూరగొంటున్న పోస్ట్మాన్ బోగోజు భద్రాచరిపై ప్రత్యేక కథనం..

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన 65 వేల బోగోజు భద్రయ్య చారి తన వృత్తిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉద్యోగంలో కొనసాగుతున్నాడు. జూన్ 9 1980లో పోస్ట్ మ్యాన్ గా కొలువులు చేరి నాటి తోర్రూర్ మండలంలోని చిన్న వంగర గ్రామంలో మొదటిసారిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టాడు. గ్రామంలో ఐదేళ్లపాటు విధులు నిర్వహించాడు. అనంతరం మండల కేంద్రంలోని 32 ఏళ్లుగా నేటికీ విధులు నిర్వహిస్తున్నాడు.

### రోజుకు 35 నుంచి 40 వరకు ఉత్తరాలు పంపిణీ..

గ్రామ ప్రముఖులు వెనకదాసుల రామచంద్రయ్య శర్మ సహకారంతో 80వ దశకంలో పోస్ట్ మ్యాన్ గా ఉద్యోగం సాధించాడు. గ్రామంలో రోజుకు 35 నుంచి 40 ఉత్తరాలు పంపిణీ చేస్తాడు. పెద్ద వంగర తో పాటు నాలుగు తండాల్లోకి వెళ్లి నేటితరం యువకులతో సమానంగా ఉత్తరాలు పంపిణీ చేస్తున్నాడు. వయోభారం మీద పడిన క్రమం తప్పకుండా రోజువారిగా ఉత్తరాలను నిత్యం అందజేస్తున్నాడు. ఇన్నాళ్లు సైకిల్ తొక్కడంతో మోకాళ్ళ నొప్పులు దరిచేరాయి. దీంతో సైకిల్ తొక్కేందుకు కాళ్లు సహకరించకపోవడంతో ఇటీవల ఓ టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసుకుని ఉత్తరాలను ఇంటింటికి తిరిగి అందజేస్తున్నాడు. ఏ ఒక్కరికి ఉత్తరం మిస్ కాకుండా లెటర్లు పంపించేసి విధుల్లో “అదుర్స్”అనిపించుకుంటున్నాడు.

### 20 ఏళ్ల వయసులోనే..

పదో తరగతి వరకు చదువుకున్న చారి 20 రెండేళ్లకే పోస్ట్ పోస్ట్ మ్యాన్ గా కొలువులో చేరాడు. బోగోజు రామచొక్కయ్యచారి-వెంకటమ్మ దంపతుల రెండో సంతానం భద్రయ్యచారి. ఆయన తోడ ఇద్దరు అన్న ఒక సోదరి ఉన్నారు. తల్లిదండ్రులు పేదరికంతో కొట్టుమిట్టాడు తుండడంతో పిల్లల పోషణ తల్లిదండ్రులకు భారంగా మారింది. దీంతో తండ్రి చేస్తున్న కుల వృత్తి వడ్రంగి పనులకు తోడ్పాటు అందిస్తూనే చిరు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. తన పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దాడు. కూతురును ఉన్నత కుటుంబానికి ఇచ్చి పెళ్లి చేశాడు. ప్రస్తుతం ఆమె భర్త ఆ గ్రామంలో సర్పంచ్ గా సేవలు అందిస్తున్నారు.

# అధిక పన్నులతో బేంబెలిస్తున్న ఫిరజాదిగూడ కార్పొరేషన్

## పార్కు స్థలాలు అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యం: బీఎస్పీ అధ్యక్షుడు అంబేద్కర్



మేడిపల్లి,డిసెంబర్ 27 (నవతరం ): అధిక టాక్స్ లతో ప్రజలపై భారం పడుతుందని పీర్జాదిగూడా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి కి బీఎస్పీ అధ్యక్షులు ఇటికాల అంబేద్కర్ ప్రజా సమస్యలపై బహిరంగ లేఖ రాశా రు. వివరాల్లోకి పీర్జాదిగూడా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాలి స్థలాలు ఇళ్ల ట్యాక్స్ పెంచడం పై బహుజన్ సమాజ్ పార్టీ తరుపున తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నామని, తక్షణమే పెంచిన ట్యాక్స్ లను వసూలు చేయడం ఆపాలని మధ్యతరగతి ప్రజలకు భారం కాకుండా ట్యాక్స్ వాసులు చేయాలనీ ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు.లేని పక్షంలో ప్రజలతో కలిసి కార్పొరేషన్ ను ముట్టడిస్తామనితెలిపారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ లో టాక్స్ వసూలు చేస్తున్నారని, టాక్స్ అధిక శాతం పెంచి ప్రజలను ఆర్థిక ఇబ్బందులు గురిచేస్తున్నారని, పేద మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉండే కార్పొరేషన్ లో ఈ విదంగా ఇష్టమొచ్చినట్టు నిబంధనలకు తూట్లు పొడుస్తూ పన్నుల రూపంలో ట్యాక్స్ వసూలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ప్రజల తరుపున బహుజన్ సమాజ్ పార్టీ నిలబడి పెంచిన ట్యాక్స్ లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లో అనుభవం లేని కమిషనర్ ని కీలుబొమ్మ చేసి మీరు ఆడిందే ఆట పాడిందే పాటలాగా చేస్తే ఊరుకునే ప్రసక్తేలేదు.ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులు దృష్ట్యా పాత పద్దతిలో ట్యాక్స్ వసూలు చేయాలనీ పెంచిన ట్యాక్స్ నిబంధలను వెనక్కి తీసుకొవాలని బహుజన్ సమాజ్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు.అదేవిదంగా ప్రజలు కట్టిన పన్నులతో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మాణం పూర్తయి మూడు సంత్సరాలు గడుస్తున్నా, లబ్ధిదారులు ఎంపికలో పారదర్శకత పాటించకుండా, ఇష్టం వచ్చినట్లు కేటాయించడంపై బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, అర్హులైన లబ్దిదారులకు ఎందుకు కేటాయిస్తలేరు దీనికి సమాధానం చెప్పాలని .డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వీధికుక్కులకు ,గంజాయి ,,తాగుబోతులకు అడ్డాగా మారాయి కొన్ని ఇళ్ళు కిటికీలు పగిలి గోడలు కూలి శిథిలావస్థకు చేరాయి.ఇప్పటికైనా లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నమన్నారు .అదేవిదంగా మీ పాలకవర్గం లోని సభ్యులు మీఫై ప్రతి రోజు అవినీతి ఆరోపణలు చేస్తుంటే మీరు ఎందుకు వివరణ ఇవ్వడంలేదు,మీ మౌనం దేనికి సంకేతం ప్రథమ పౌరుడిగా ఉన్న మీరు ప్రజలకు జవాబు చెప్పాల్సిన ఆవసరం ఎంతైనా ఉంది. కార్పొరేషన్ లో అనేక పార్కు, ప్రభుత్వ,స్మశాన వాటికల స్థలాలు కబ్జా కి గురైన విషయాన్నీ అనేకసార్లు మీ దృష్టికి కమిషనర్ దృష్టికి తీసుకొచ్చాము ఐనా మీరు ఎందుకు స్పందించడం లేదు, చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు,మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒకటవ వార్డులోని సర్వే నెంబర్ 29 లో గల సాయి నగర్ కాలనీలోని ఎనమిది వందల గజాల పార్కు స్థలం కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్న విషయాన్ని అనేకసార్లు పిర్యాదు చేసినం కానీ ఎలాంటి చర్యలు లేవు.ఇప్పటికైనా కబ్జాకి గురైన పార్కు ప్రభుత్వ స్థలాలు గుర్తించి పెన్సింగ్ ఏర్పాటు చేసి కాపాడలని డిమాండ్ చేస్తున్నాం.బహుజన్ సమాజ్ పార్టీ తరపున లేవనెత్తిన అంశాలు పరిగిణిలోకి తీసుకొని అన్నింటిపై తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాం.లేని పక్షంలో ప్రజల తరపున ఉద్యమిస్తామని తెలియజేస్తున్నామన్నారు.

# లచ్చిరెడ్డి కక్ష సాధింపుతో కుల బహిష్కరణ






అశ్వరావుపేట రూరల్, డిసెంబర్ 27 (నవతరం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,అశ్వారావుపేట మండలం, రెడ్డిగూడెం గ్రామంలో ఉమ్మల శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తిని కుల బహిష్కరణ చేసి కనీసం ఊర్లో ప్రజలేవరూ వారికి మంచినీళ్లు కూడా ఇవ్వద్దని నిబంధనలు పెట్టినట్లు, ఆ విషయంపై మనస్థాపానికి గురై సదరు వ్యక్తి స్థానిక అశ్వరావుపేట పోలీస్ స్టేషన్లో కేసు పెట్టిన విషయం అందరికీ తెలిసిందే. వివరాల్లోకి లోతుగా వెళ్లి పరిశీలిస్తే, కుటుంబ కలహాలతో రెచ్చిపోయిన ఉమ్మల శ్రీనివాసరెడ్డి తమ్ముడు ఉమ్మాల లచ్చిరెడ్డి నలుగురు యువకులను వెంటవేసుకొని తన అన్న పై కక్ష సాధింపు కోసం బయలుదేరిన క్రమంలో, శ్రీనివాసరెడ్డికి సంబంధం లేని ఒక పంచాయతీ విషయంలో, జోక్యం కల్పించుకొని కుల బహిష్కరణ చేయాల్సిందిగా ఆ గ్రామ ప్రజలను పురిగొల్పి గ్రామ బహిష్కరణ చేయించినట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు. సర్పంచ్ లచ్చిరెడ్డి మాటలు వినకపోవడంతో, తానే ఆ ఊరి పెద్ద స్థానంలో పెద్ద మనిషిగా చిత్రీకరించుకుని నలుగురు యువకులను వెంటవేసుకొని ఆ గ్రామంలోని కిరాణా షాపు నుండి తెచ్చుకునే నిత్యవసర సరుకులను సైతం , కనీసం మంచినీటిని కూడా ఉమ్మల శ్రీనివాస్ రెడ్డికి ఇవ్వొద్దనే డప్పు చాటింపు వేయించి, కర్కశంగా ఉమ్మల శ్రీనివాసరెడ్డిని మానసికంగా వేధించడంతో, శ్రీనివాసరెడ్డి పోలీసులను ఆశ్రయించడం, కేసు నమోదు చేయడం, విచారణలో ఉండడం జరిగిందని సమాచారం. తుమ్మల లచ్చిరెడ్డి ఇదంతా ఎందుకు చేశాడనే కోణంలో చూస్తే, గతంలో కుటుంబ కలహాలతో రెచ్చిపోయిన లచ్చిరెడ్డి ఉమ్మల శ్రీనివాసరెడ్డిని అతని భార్యను ఒక మహిళ అని కూడా చూడకుండా కొట్టడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావడం, ఆ కేసుపై కోర్టులో వాదోపవాదనలు ఇంకా జరగకపోయినా , ఆ కేసు విషయంలో శ్రీనివాసరెడ్డిని రాజీపడమని పదేపదే లచ్చిరెడ్డి బెదిరింపులు జరుపుతుండడంతో, శ్రీనివాస్ రెడ్డి అతని భార్య గత కొన్ని నెలలుగా మానసికంగా గురవుతున్నట్లు శ్రీనివాసరెడ్డి, గ్రామ ప్రజలు తెలియజేశారు. కోర్టు పరిధిలో ఉన్న కేసును ఉపసంహరించుకోవడానికి కొంత సమయం ఉందన్న విషయం తెలిసి కూడా లచ్చిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై బెదిరింపులకు పాల్పడటం, ఆ గ్రామ సర్పంచును సైతం తనకు సహకరించమని వేధించడమే కాకుండా, కులం బహిష్కరణ పేరుతో మానసికంగా, శ్రీనివాస రెడ్డిని అతని భార్యను చంపుతానని బెదిరించడం అమానుషం గా భావించి, లచ్చిరెడ్డి మరియు అతని వెంట ఉన్న నలుగురు కిరాతక యువకులపై తగు చర్యలు తీసుకొని తనను కాపాడాల్సిందిగా శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు ను స్వీకరించిన ఎస్ఐ రాజేష్ కుమార్ రిసీవ్డ్ కాపీ ఇవ్వడంతో, ఈ విషయం ఒక కొలిక్కి వచ్చినట్లు, ఉమ్మల శ్రీనివాస్ రెడ్డికి న్యాయం జరిగే అవకాశాలు అందివుచ్చినట్లు ఉండడంతో శ్రీనివాసరెడ్డి కుటుంబానికి ఇక ఉపశమనం కలిగినట్లేనని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. ఎస్సై రాజేష్ పూర్తి విచారణ జరిపి, తగు చర్యలకై కోర్టు ద్వారా శిక్షలు ఖరారు చేయబోతున్నట్లు సమాచారం. ఈ విషయంపై గ్రామ సర్పంచిని అడిగితే, తనకు ఎలాంటి సంబంధం లేదని ఇదంతా ఉమ్మల లచ్చిరెడ్డి, కొందరు యువకులను వెంటవేసుకొని అతని పై కక్షసాధింపుకు పాల్పడుతున్నాడని, పోలీసు వారు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకున్నా, శ్రీనివాసరెడ్డి కుటుంబానికి న్యాయం జరిగినట్లేనని తెలియజేశారు. ఈ కుల బహిష్కరన కుటుంబ కలహాల నేపథ్యంలో అన్న పై తమ్ముడి కక్ష సాధింపేనని, పోలీసులు కూడా ఈ విషయాన్ని సరైన కోణంలోనే పరిశీలించి విచారణ జరుపుతున్నారని ఆ గ్రామ ప్రజల సాక్షిగా తెలియజేశారు.



# నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాట్లు

పెద్దవంగర, డిసెంబర్ 26, (నవతరం) : విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు డిఈ మధుసూదన్ అన్నారు. సోమవారం మండలంలోని వడ్డ కొత్తపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ ప్రవీణ్ రావు తో కలిసి నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు మాట్లాడుతూ..గ్రామపంచాయతీ బోరు బావులకు ప్రత్యేకంగా 25 కే.వి త్రి ఫేస్ మూడు డిటిఆర్ లను, 25 కేవి సింగల్ ఫేస్ ఒక డి టి ఆర్ ను ఏర్పాటు చేయడంతో గ్రామంలో విద్యుత్ సమస్య తీరిందని పేర్కొన్నారు. వెలుతురు ఉండే విధంగా బస్ స్టాప్ నుండి సబ్ స్టేషన్ ఎక్స్ రోడ్ వద్దకు, తొర్రూర్ రోడ్డు వైపు దుర్గమ్మ గుడి నుండి బొత్తల తండా వరకు పోచారం రోడ్డు వైపు మసీదు దగ్గర నుండి స్మశాన వాటిక వరకు, చర్చి నుండి గోరీల గడ్డ వైపు వరకు ప్రత్యేకంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసి లైట్లు అమర్చినట్లు తెలిపారు. గ్రామంలో రూ.19 లక్షలు హెచ్చించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు ముఖ్యంగా కావలసిన మంచినీళ్లు, కరెంటు శానిటైజేషన్ ఈ మూడు విషయాలలో నియమ నిబంధనలతో అంకితభావంతో పని చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని, గ్రామంలో దాదాపు 70 లక్షల సిసి రోడ్లను వేయించడం జరిగిందని, రానున్న రోజులలో గ్రామంలో ఉన్నటువంటి సమస్యలన్నింటినీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాయిని ఝాన్సీ, ఏడి సత్యనారాయణ, ఏఈ రమేష్, వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, కేశబోయిన రామరాజు, దంతాలపల్లి జనార్ధన్, కోఆప్షన్ సభ్యులు కేశబోయిన మల్లయ్య, దండుగల ఎల్లయ్య, తుర్క విజయ్, అంగన్వాడీ టీచర్ అరుణ, గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు, తెలంగాణ యూత్ అధ్యక్షులు కిరణ్ చారి, కేశబోయిన అశోక్, నాగరాజు కాంట్రాక్టర్ ప్రవీణ్, కారోబార్ పరుశురాములు, జి పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పార్టీకి కార్యకర్తలే బలం: శర్మ

పెద్దవంగర, డిసెంబర్ 27(నవతరం): బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రామచంద్రు తండా బూత్ కమిటీ ఎన్నిక చేపట్టారు. గ్రామానికి చెందిన 150 మంది ఓటర్లకు గాను ముగ్గురు ఇంచార్జీ లను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే గర్వకారణంగా నిలిచాయన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు జాటోతు దేవా, జాటోతు బొజ్జ నాయక్, జాటోత్ నెహ్రూ, జాటోతు సుధాకర్, జాటోత్ దస్రు నాయక్, వెంకన్న, సక్రు, దామోదర్, యాకు, సుమన్, హేమాని పాల్గొన్నారు.




## నేడు భద్రాద్రిలో హైఅలర్ట్

భద్రాచలం, డిసెంబర్ 27(నవతరం): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ బుధవారం భద్రాచలం వస్తున్నారు. రాష్ట్రపతి ఈ సందర్భంగా భద్రాద్రి రామున్ని దర్శించుకుంటారు. అనంతరం గిరిజనులతో ప్రత్యేక సమావేశం కానున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రాచలంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. హైఅలర్ట్ ప్రకటించారు. రాష్ట్రపతి పర్యటించనున్న రహదారుల వెంబటి గట్టి నిఘా ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి పర్యటనకు భారీ ఎత్తున బందోబస్తు భద్రాచలం తరలివచ్చింది. భద్రాచలంలో పూర్తి ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ భద్రాచలంలో మకాం వేసి రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రపతి పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ చెప్పారు. దేశ ప్రథమ పౌరురాలు పర్యటన సందర్భంగా ఆంక్షలు అమల్లో ఉన్నాయని అట్టి ఆంక్షలు ప్రజలు తూచ తప్పగా పాటించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రపతి పర్యటనకు 350 మంది అధికారులు, రెండు వేల మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం 7 గంటల నుండే ఆంక్షలు కొనసాగుతాయని, ప్రజలు రహదారుల లోకి రావద్దని రాకపోకలు నిలిచి వేసినట్లు చెప్పారు. దేశంలో అత్యంత ప్రోటోకాల్ భద్రత ఉన్న రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా విధించిన ఆంక్షలకు ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# సైబరాబాద్ పోలీసులు పనితీరు భేష్: డీజీపీ

### సైబరాబాద్ 13 ఫంక్షనల్ వర్టికల్స్ లో టాప్

### నేరాల నియంత్రణ, పోలీసు దర్యాప్తు, ఫంక్షనల్ వర్టికల్స్ పై తెలంగాణ రాష్ట్ర డీజీపీ సమీక్ష సమావేశం



సైబరాబాద్, డిసెంబర్ 27(నవతరం ): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆల్ యూనిట్ ఆఫీసర్లతో మంగళవారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి, ఐపీఎస్. క్రైమ్స్ రివ్యూ అండ్ ఫంక్షనల్ వర్టికల్స్ సమావేశం నిర్వహించారు. 2020, ఆగస్టు నెల నుండి ఈ ఆన్ లైన్ క్రైమ్ రివ్యూ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈరోజు 26వ క్రైమ్ రివ్యూ మీటింగ్ జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఫంక్షనల్ వర్టికల్స్ లో సైబరబాద్ పోలీస్ కమీషనరేట్ టాప్ లో నిలిచిందని డీజీపీ మహేందర్ రెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్రని మరియు సిబ్బందిని అభినందించారు. సైబరాబాద్ 13 ఫంక్షనల్ వర్టికల్స్ రిసెప్షన్, డి ఐ - డి ఎస్ ఐ, స్టేషన్ హౌస్ ఆఫీసర్, స్టేషన్ రైటర్, క్రైం రైటర్, అడ్మిన్ ఎస్ఐ, సెక్టార్ ఎస్ఐ, సుమ్మోన్స్, కమ్యూనిటీ పోలీసింగ్, ట్రైనింగ్స్, సైబర్ క్రైం వన్, సైబర్ క్రైం టూ, ట్రాఫిక్ లలో టాప్ లో నిలిచిందన్నారు. లాంగ్ పెండెన్సీ కేసులను త్వరితగతిన పరిష్కరించడం, గ్రేవ్ కేసులను తగ్గించడంలో, మహిళలు మరియు చిన్నారులకు సంబంధించిన నేరాలను తగ్గించడం, పోక్సో కేసుల పరిష్కారం, వారెంట్ల జారీ, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ క్రైమ్, కమ్యూనిటీ పోలిసింగ్, ట్రైనింగ్స్ వంటి వాటిల్లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ నంబర్ 1 స్థానంలో ఉందని డీజీపీ జోనల్ డీసీపీ లను, క్రైమ్స్ డీసీపీ లను, ఎస్ హెచ్ ఓ లను అభినందించారు. ఫంక్షనల్ వర్టికల్స్ లో సైబరాబాద్ పనితీరు రాష్ట్రంలోనే ఉత్తమ స్థానానికి చేరుకునే విధంగా కృషిచేసిన ఫంక్షనల్ వర్టికల్స్ అధికారులందరినీ అభినందించారు. ఈ సమావేశంలో సైబరాబాద్ నుంచి మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి, బాలానగర్ డీసీపీ సందీప్, డీసీపీ కవిత, డీసీపీ ఇందిరా, ఏడీసీపీలు, ఏసీపీలు, సిఏఓ లు గీత, చంద్రకళ, మినిస్టల్ సిబ్బంది మరియు వర్టికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

భద్రాచలం, డిసెంబర్ 27(నవతరం): బూర్గంపాడు మండలం సారపాకలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ పర్యటనకు సర్వం సిద్ధం చేశారు. బుధవారం హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా సారపాకలోని ఐటిసి స్కూల్ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడులో రాష్ట్రపతి దిగనున్నారు. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శన అనంతరం పలు పథకాలను ప్రారంభించనున్నారు. అదే విధంగా రాష్ట్రపతి భద్రాచలంలో గిరిజనులతో సమావేశం కానున్నారు. ఇందుకోసం ఐటీసీ స్కూల్, ఐటీసీ గెస్ట్ హౌస్ తదితర ప్రాంతాల్లో పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహిస్తున్నారు. సారపాక లోని ఐటిసి పీఎస్పీడీ కర్మాగారం అరుదైన ఘనతను దక్కించుకోనుంది రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ ఐటీసీకి రానున్నారు. భద్రాచలంకు గతంలో రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణ, శంకర్ దయాల్ శర్మలు వచ్చారు. సుదీర్ఘకాల అనంతరం రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ భద్రాచలం బుధవారం రానున్నడంతో ఐటీసీ అతిధ్యం ఇవ్వనుంది. ఈ మేరకు సారపాక ఐటిసి పరిసర ప్రాంతాలు రాష్ట్రపతి పర్యటనకు సర్వం సిద్ధం చేశారు. ఐటీసీలో బస చేయనున్న తొలి రాష్ట్రపతిగా ద్రౌపతి ముర్మ నిలవనున్నారు. ఇందుకోసం ఐటీసీ ఉన్నత అధికారుల బృందం తగిన ఏర్పాట్లల్లో నిమగ్నమైంది. బుధవారం రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా సారపాకలో ల్యాండ్ అయిన అనంతరం ఐటీసీ గెస్ట్ హౌస్లో కొంత సమయం గడిపిన అనంతరం భద్రాచలం పర్యటనకు వెళ్ళనున్నారు. దీంతో సారపాక, భద్రాచలం ప్రాంతాలు పోలీసులు వలయంలో ఉన్నాయి. రెండు వేల



మంది పోలీసులు రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి అవాంతరాలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ వినీత్ ఆధ్వర్యంలో పోలీసులు ఇప్పటికే సారపాక ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. రాష్ట్రపతి పర్యటించే ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించిన పోలీసులు అన్ని ప్రాంతాలలో బందోబస్తు కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలో సారపాక ప్రాంతం పోలీసుల వలయంతో నిండిపోయింది. అదే విధంగా రాష్ట్రపతి బుధవారం పర్యటించడంతో సారపాక, భద్రాచల ప్రాంతాల్లోని పాఠశాలలకు సెలవు ప్రకటించాయి. భద్రాచలం నుంచి సారపాక వరకు రాకపోకలను నిలిపి వేసేందుకు అధికారులు ఇప్పటికే ప్రకటన సైతం చేశారు. భద్రాచలం ఆర్టీసి డిపో సైతం బూర్గంపాడులో ప్రత్యేక ఏర్పాట్లు చేసే పనిలో నిమగ్నమైంది. అదే క్రమంలో భద్రాచలంకు అన్ని వైపుల నుంచి సారపాక నుంచి వెళ్లే వాహనాల రాకపోకలు నిలుపుదల చేశారు.

# తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తంచేయాలి



హైదరాబాద్, డిసెంబర్ 27 : తెలంగాణ బ్రాండ్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి ప్రతి ఒకరూ కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి సోమేశ్‌కుమార్ సూచించారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టాంకాం), జపాన్ ప్రభుత్వ పథకం స్పెసిఫైడ్ సిల్ వరర్స్ కింద జపాన్‌లో పనిచేసేందుకు అర్హత గల నర్సింగ్ సిబ్బందికి శిక్షణ, నియామకం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నది. ఇందులో భాగంగా ఎంపికైన 25 మంది అభ్యర్థులకు మంగళవారం నుంచి రాజ ేంద్రనగర్‌లోని గ్రామీణ అభివృద్ధి సంస్థ (టీఎస్ఐఆర్డీ)లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమేశ్‌కుమార్ ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ బ్రాండ్‌ను ముందుకు తీసుకెళ్లాలనే సీఎం కేసీఆర్ విజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని, శిక్షణ పూర్తి చేసుకొనే 25 మంది అభ్యర్థులు ఫిబ్రవరి చివరిలోగా ఆఫర్ లెటర్స్ పొందుతారని తెలిపారు. జపాన్‌కు వెళ్లే అభ్యర్థులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, టాంకాం వైస్ చైర్మన్ రాణి కుముదిని, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖల కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి రిజ్వి, వైద్యారోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రమేశ్‌రెడ్డి, జపాన్ దేశ నావిష్ సంస్థ సీఈవో టకాకా ఓసి బుషి, ఓఎస్డీ డాక్టర్ గంగాధర్, టాంకాం సీఈవో విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొలం దున్నిన రైతు ఎర్రబెల్లి దయాకర్‌రావు

## పొలంలో ఎడ్లను అయిచ్చారు..నడుం వంచి నాట్లు వేశారు

## రైతు బిడ్డ పొలాన్ని చూస్తే మురుస్తాడు... వ్యవసాయం చూస్తే ఉరకలేస్తాడు...

## తోటోళ్లు పొలం పనులు చేస్తుంటే తను ఆగలేడు. ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్రానికి మంత్రి అయినా... రైతుకు బిడ్డే

పాలకుర్తి, డిసెంబర్ 27(నవతరం): ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్రానికి మంత్రి అయినా రైతుకు బిడ్డేనాని మంగళవారం నిరోపించుకున్నాడు తన స్వగ్రామం పర్వతగిరిలోని సొంత పొలంలో పనులు జరుగుతుంటే చూసి, వెంటనే పొలంలోకి దూకి... గొర్రు పట్టి ఎడ్లను సై అన్నారు... అయిచ్చారు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అందరితో కలిసి గొంతు కలిపి నాట్లు వేశారు. దండగ అన్న వ్యవసాయాన్ని సీఎం కేసీఆర్ పండగ చేస్తే...ఆ వ్యవసాయాన్ని మంత్రులు కూడా పొలంలోకి దిగి బురద గొర్రు కొడుతున్నారు. మా నాయకుని ఆశయ సాధనలో అడుగులు వేస్తాం అనడమే కాదు.. నేరుగా వ్యవసాయం చేస్తాం. రైతు రాజు అయితే రాజు కూడా రైతు అనే దానిని రుజువు చేస్తున్నారు. కూలీలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, అధికారులు, మంత్రులు కూడా ఇష్టంగా వ్యవసాయం చేయడంతో నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా మారింది. గతంలో నెర్రెలు పారిన పొలాలు...స్వరాష్ట్రంలో ఇప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళ లాడుతున్నాయి.. అన్నదాత కళ్లలో ఆనందం పండిస్తున్నాయి. అపర భగీరథుడు కేసీఆర్ ఆలోచనలతో ప్రాజెక్టులు రూపొంది, నీళ్లు పరవళ్ళు తొక్కుతుంటే... చెరువులు కుంటలు, నిండి ఉప్పొంగుతుంటే... మంత్రులు కూడా సొంత పొలాల్లో దిగి వ్యవసాయం చేస్తుంటే... ఊరు వాడ, చేను చెలక మళ్ళీ ప్రాణం పోసుకుని పరవశిస్తున్నాయి...నా తెలంగాణ కోటి ఎకరాల మగాణా అన్న నినాదం నిజం అయ్యింది.









# బిలియనీర్ల మ్యూజికల్ చైర్స్.. అనూహ్యంగా టాప్-5లోకి అదానీ

ప్రపంచవ్యాప్తంగా విశ్వమారి ఉధృత రూపం ప్రదర్శించినప్పుడు 2020,2021ల్లో భారీగా పెరిగిన కుబేరుల సంపద.. ఈ ఏడాది తద్భిన్నంగా తగ్గిపోతున్నది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం దరిమిలా అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి వల్ల టాప్ బిలియనీర్ల వ్యక్తిగత సంపద కొడిగట్టుకుపోయింది. స్టాక్స్ భారీ పతనం కావడంతో అపర కుబేరుల సంపదలోనూ భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. కొందరు టాప్-10 నుంచి నిష్క్రమిస్తే, మరికొందరు టాప్-10లోకి వచ్చేశారు. ఈ ఏడాది ముగిసే సరికి దాదాపుగా కుబేరుల వ్యక్తిగత టాప్-5 బిలియనీర్ల జాబితాలో బెర్నార్డ్ అర్నాల్ట్, ఎలన్‌మస్క్, గౌతం అదానీ, బిల్ గేట్స్, జెఫ్ బెజోస్ నిలిచారు. వీరిలో భారత్‌కు చెందిన అదానీ గ్రూప్ అధినేత గౌతం అదానీ మినహా మిగతా నలుగురి సంపద ఒకటి కాదు రెండు కాదు 262 బిలియన్ల డాలర్ల నికర సంపద ఆవిరైంది. గౌతం అదానీ వ్యక్తిగత సంపద 42 బిలియన్ డాలర్లు పెరిగి బ్లూంబర్గ్ బిలియనీర్ల ఇండెక్స్‌లో 11 స్థానాలు పైపైకి దూసుకెళ్లింది. సరిగ్గా ఏడాది క్రితం టాప్-5 బిలియనీర్ల జాబితాలో టెస్లా కం ట్విట్టర్ అధినేత ఎలన్‌మస్క్, జెఫ్ బెజోస్, బెర్నార్డ్ అర్నాల్ట్, బిల్ గేట్స్, లారీ పేజ్ నిలిచారు. లగ్జరీ బ్రాండ్స్ టు ఇంటర్నెట్ బేస్డ్ ఎల్లో పేజెస్ సర్వీస్, మైనింగ్ నుంచి భూతాప నివారణకు దోహదపడే గ్రీన్ ఎనర్జీ తయారీ వరకు పలు రంగాల్లో సేవలందిస్తున్న లగ్జరీ గూడ్స్ సంస్థ ఎల్వీఎంహెచ్ అధినేత బెర్నార్డ్ అర్నాల్ట్..



ప్రపంచంలోనే అపర కుబేరుడిగా నిలిచారు. ఆయన వ్యక్తిగత సంపద 161 బిలియన్ డాలర్లు. గత ఏడాది కాలంలో ఆయన వ్యక్తిగత సంపద 10 బిలియన్ డాలర్లు కోల్పోయారు. అదానీ గ్రూప్ చైర్మన్ కం ఫౌండర్ గౌతం అదానీ ఈ ఏడాది డార్క్‌హార్స్‌లా టాప్-5 కుబేరుల క్లబ్‌లో అనూహ్యంగా చేరిపోయారు. గూగుల్ కో-ఫౌండర్ లారీపేజ్ స్థానాన్ని గౌతం అదానీ భర్తీ చేశారు. లారీ పేజ్ వ్యక్తిగత సంపద 45.8 బిలియన్ డాలర్లు హరించుకుపోవడంతో టాప్-5 జాబితా నుంచి తప్పుకున్నారు. సౌతాఫ్రికా సంతతికి చెందిన అమెరికన్ ఎలన్ మస్క్ విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా ఫౌండర్, స్పేస్ ఎక్స్ అధినేత ఇప్పుడు ఆయన వ్యక్తిగత సంపద 140 బిలియన్ డాలర్లు. గత అక్టోబర్ నెలాఖరులో ట్విట్టర్‌ను టేకోవర్ చేసిన ఎలన్‌మస్క్ సంపద 134 బిలియన్ డాలర్లు పతనమైంది. ట్విట్టర్ సీఈవోగా బాధ్యతలు నిర్వర్తించిన ఎలన్‌మస్క్ తీసుకున్న నిర్ణయాలు.. ఆ సంస్థ భవితవ్యం ప్రశ్నార్థకం అయ్యేలా చేశాయి. గుజరాతీ వ్యాపార వేత్త గౌతం అదానీ ప్రస్తుతం 120 బిలియన్ డాలర్లతో ప్రపంచంలోనే మూడో అపర కుబేరుడిగా నిలిచారు. ఏడాది కాలంలో 42 బిలియన్ డాలర్ల వ్యక్తిగత సంపద పెరిగింది. ఈ ఏడాది అపర కుబేరుల్లో వ్యక్తిగత సంపద పెంచుకున్న ఏకైక వ్యక్తి గౌతం అదానీ. ఈ నెల 19 నాటికి ఏడు అదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 8.55 లక్షల కోట్లు జత కలిశాయి. అపరకుబేరుల్లో నాలుగో స్థానంలో ఉన్న అమెరికా వ్యాపారవేత్త బిల్‌గేట్స్ వ్యక్తిగత సంపద ఈ ఏడాది కాలంలో 28 బిలియన్ డాలర్లు ఆవిరైంది. మైక్రోసాఫ్ట్ కో-ఫౌండర్%ా% పేరొందిన దాతగా బిల్‌గేట్స్ వ్యక్తిగత సంపద 109 బిలియన్ డాలర్లు. ఈ-కామర్స్ జెయింట్ అమెజాన్ వ్యవస్థాపకుడు-అపర కుబేరుల్లో ఐదో స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్ వ్యక్తిగత సంపద 107 బిలియన్ డాలర్లు. ఏడాది కాలంలో ఆయన 90 బిలియన్ డాలర్ల సంపద కోల్పోయారు

# డిసెంబర్ 31 తర్వాత ఈ ఫోన్లలో వాట్సాప్ పనిచేయదు

ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫాం వాట్సాప్ ఏటా పలు మొబైల్ ఫోన్లకు సపోర్ట్‌ను తొలగించే క్రమంలో ఈ ఏడాది డిసెంబర్ 31 నుంచి 49 ఫోన్లలో సేవలను నిలిపివేస్తోంది. కొన్ని ఐఫోన్ మోడల్స్‌తో పాటు పలు అండ్రాయిడ్ ఫోన్లలోనూ వాట్సాప్ పనిచేయదు. అయితే పాత, అవుట్‌డేటెడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌పై రన్ అయ్యే మొబైల్ ఫోన్‌లపైనే వాట్సాప్ పనిచేయకపోవడంతో యూజర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యాపిల్, శాంసంగ్, సహా పలు మొబైల్ ఫోన్లలో డిసెంబర్ 31 నుంచి వాట్సాప్ పనిచేయదని తొలుత గిజ్‌చైనా రిపోర్ట్ చేసింది. డిసెంబర్ 31 తర్వాత ఆయా ఫోన్ యూజర్లు వాట్సాప్ నుంచి న్యూ ఫీచర్లు, సెక్యూరిటీ అప్‌డేట్స్‌తో పాటు ఎలాంటి అప్‌డేట్స్ పొందరు. డిసెంబర్ 31 తర్వాత ఏయే ఫోన్లను వాట్సాప్ సపోర్ట్ చేయదో పరిశీలిస్తే..యాపిల్ ఐఫోన్ 5, యాపిల్ ఐఫోన్ 5సీ, అర్కోస్ 53 ప్లాటినం, గ్రాండ్ ఎస్ ఫ్లెక్స్ జడ్‌టీఈ, గ్రాండ్ ఎక్స్ క్వాడ్ వీ987 జడ్‌టీఈ, హెచ్‌టీసీ డిజైర్ 500, హువై అసెండ్ డి, హువై అసెండ్ డీ1, హువై అసెండ్ డీ2, హువై అసెండ్ జీ740, హువై అసెండ్ మేట్, హువై అసెండ్ పీ1,క్వాడ్ ఎక్స్‌ఎల్, లెనోవా ఏ820, ఎల్‌జీ ఎనాక్ట్, ఎల్‌జీ లుసిడ్ 2, ఎల్‌జీ అప్టిమస్ 4ఎక్స్ హెచ్‌డీ, ఎల్‌జీ అప్టిమస్ ఎఫ్3, ఎల్‌జీ అప్టిమస్ ఎఫ్3క్యూ, ఎల్‌జీ అప్టిమస్ ఎఫ్5, ఎల్‌జీ అప్టిమస్ ఎఫ్6, ఎల్‌జీ అప్టిమస్ ఎఫ్7, ఎల్‌జీ అప్టిమస్ ఎల్2 11, ఎల్‌జీ అప్టిమస్ ఎల్3 11, ఎల్‌జీ అప్టిమస్ ఎల్3 11 డ్యూయల్, ఎల్‌జీ అప్టిమస్ ఎల్4 11, ఎల్‌జీ అప్టిమస్ ఎల్4 11 డ్యూయల్, ఎల్‌జీ అప్టిమస్ ఎల్5, ఎల్‌జీ అప్టిమస్ ఎల్5 డ్యూయల్, ఎల్‌జీ అప్టిమస్ ఎల్5 11, ఎల్‌జీ అప్టిమస్ ఎల్7, ఎల్‌జీ అప్టిమస్ ఎల్7 11 డ్యూయల్, ఎల్‌జీ అప్టిమస్ నిట్రో హెచ్‌డీ, మెమో జడ్‌టీఈ వీ956, శాంసంగ్ గెలాక్సీ ఏస్2, శాంసంగ్ గెలాక్సీ కోర్,శాంసంగ్ గెలాక్సీ ఎస్2, శాంసంగ్ గెలాక్సీ ఎస్3 మిని, శాంసంగ్ గెలాక్సీ ట్రెండ్ 11, శాంసంగ్ గెలాక్సీ ట్రెండ్ లైట్, శాంసంగ్ గెలాక్సీ ఎక్స్‌కవర్ 2, సోనీ ఎక్స్‌పిరియ ఆర్క్ ఎస్, సోనీ ఎక్స్‌పిరియ మిరో, సోనీ ఎక్స్‌పిరియ నియో ఎల్, వికో సింక్ ఫైవ్, వికో డార్క్‌నైట్ జడ్‌టీ ఈ జాబితాలో ఉన్నాయి.



# మాంద్యం అంచున ప్రపంచం




వచ్చే ఏడాది సంక్షోభ పరిస్థితులే వరుస వడ్డీరేట్ల పెంపులే కారణం సీఈబీఆర్ అంచనా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కమ్ముకుంటున్న మాంద్యం మబ్బులు80 శాతం దేశాల్లో ఆర్థిక సంక్షోభం తప్పదంటున్న ఐఎంఎఫ్‌వచ్చే ఏడాది గ్లోబల్ జీడీపీ వృద్ధి 2 శాతం లోపేనన్న అంచనాలు 2037 నాటికి ప్రపంచ ఆర్థిక చోదక శక్తులుగా వర్ధమాన దేశాలుప్రపంచ వృద్ధిరేటులో తగ్గనున్న ఐరోపా దేశాల ప్రాధాన్యంతూర్పు ఆసియా, పసిఫిక్ రీజియన్‌లోని దేశాలదే ఆధిపత్యం మాంద్యం గుప్పిట్లోకి ప్రపంచం జారుకుంటున్నది. వచ్చే ఏడాది చాలా దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చున్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ద్రవ్యోల్బణం అదుపు పేరుతో పెంచుతున్న వడ్డీరేట్లు ఇందుకు దారితీస్తున్నాయన్న అభిప్రాయాలు ఇప్పుడు వ్యక్తమవుతున్నాయి. కొత్త ఏడాదిలో మాంద్యం ముంగిట ప్రపంచం మోకరిల్లబోతోందా?.. మెజారిటీ దేశాలు సంక్షోభంలోకి జారుకోబోతున్నాయా?.. అంటే అవుననే అంచనాలే వ్యక్తమవుతున్నాయి. కరోనా దెబ్బకు కుదేలైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థను.. ద్రవ్యోల్బణం అదుపు పేరుతో సెంట్రల్ బ్యాంకులు పెంచుతున్న వడ్డీరేట్లు మరింత బలహీనపరుస్తున్నాయి. ఈ క్రమంలోనే 2023లో ప్రపంచంలోని చాలా దేశాలు మాంద్యం పరిస్థితులను ఎదుర్కోబోతున్నాయని సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ బిజినెస్ రిసెర్చ్ (సీఈబీఆర్) హెచ్చరించింది. పెరుగుతున్న వడ్డీరేట్లు రుణాలను భారం చేస్తున్నాయని, దీనివల్ల ఆయా దేశాల జీడీపీ ఒత్తిడికి లోనై పతనం బాట పడుతున్నదని అంటున్నట్టు బ్లూంబర్గ్ కథనం పేర్కొన్నది. జీడీపీకి ధరాఘాతం ప్రపంచ జీడీపీకి ఇప్పుడు ద్రవ్యోల్బణమే అతిపెద్ద ముప్పుగా పరిణమించిందని తమ వార్షిక 'వరల్డ్ ఎకనామిక్ లీగ్ టేబుల్'లో సీఈబీఆర్ అభిప్రాయపడింది. ఈ క్రమంలోనే ఈ ఏడాది ప్రపంచ జీడీపీ విలువ తొలిసారిగా 100 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటిందన్న ఈ బ్రిటీష్ కన్సల్టెన్సీ.. వచ్చే ఏడాది ఆర్థిక వ్యవస్థలో స్తబ్దత తప్పదని వ్యాఖ్యానించింది. ఇందుకు ఆయా దేశాల రిజర్వ్ బ్యాంకులు వరుసగా పెంచుతున్న వడ్డీరేట్లే కారణమని చెప్పింది. విజృంభిస్తున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు వడ్డీరేట్ల పెంపునే సెంట్రల్ బ్యాంకులు ఓ పనిముట్టుగా భావిస్తున్నాయన్నది. ఈ విధానం కీలక రంగాల్లో వృద్ధిని క్షీణింపజేస్తున్నదన్నది. వడ్డీరేట్లు ఇంకా పెరగొచ్చు ద్రవ్యోల్బణంపై చేస్తున్న పోరులో ఇంకా విజయం దక్కలేదని, కాబట్టి ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకులు కీలక వడ్డీరేట్లను ముమ్మందు మరింత పెంచే వీలుందని సీఈబీఆర్ ఈ సందర్భంగా చెప్పడం గమనార్హం. ఈ క్రమంలోనే ద్రవ్యోల్బణాన్ని ఆమోదయోగ్య స్థాయికి తీసుకురావడానికి ఏండ్ల తరబడి వృద్ధిరేటును బలిపెడుతున్నారని వ్యాఖ్యానించింది. నిజానికి ఇటీవల అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సైతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై భయాందోళనను వ్యక్తం చేసింది. ఇదిలావుంటే 2035 నాటికి భారతీయ ఆర్థిక వ్యవస్థ 10 లక్షల కోట్ల డాలర్లకు చేరవచ్చున్న అంచనాలున్నాయి. అలాగే 2032లో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందంటున్నారు. 'వచ్చే ఏడాది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యం పరిస్థితులను ఎదుర్కొనే అవకాశాలున్నాయి.

# ధోనీ నిర్మాణంలో మహేష్‌బాబు

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ నిర్మాతగా దక్షిణాది తారలతో సినిమాలు నిర్మించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. ధోనీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఇప్పటికే 'రోర్ ఆఫ్ లయన్', 'బ్లేజ్ టు గ్లోరీ', 'ద హిడెన్ హిందూ' అనే మూడు లఘు చిత్రాలను రూపొందించారు. ధోనీ, ఆయన సతీమణి సాక్షి నిర్మాణ బాధ్యతలు వహించారు. ఇకపై భారీ స్థాయిలో సౌత్ స్టార్స్‌తో సినిమాలు చేసే ప్రయత్నాల్లో ఉన్నారు ధోనీ. ఇందులో భాగంగా తమిళ హీరో విజయ్‌తో ధోనీ ఓ చిత్రానికి అంగీకారం కుదుర్చుకున్నట్లు సమాచారం. అలాగే కన్నడలోనూ పేరున్న హీరోలతో సినిమా చేయబోతున్నారు. తెలుగులో ధోనీ నిర్మాణంలో మహేష్ బాబు నటిస్తారనే ప్రచారం జరుగుతున్నది. దీనిపై ప్రకటన రావాల్సిఉంది. మహేష్ బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. ఆయనకు రాజమౌళి కాంబినేషన్‌లో మరో సినిమా ఉంది.





# ఆ బాధ్యత తీసుకుంటా

బాలీవుడ్ స్టార్ కపుల్ రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్ త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నారు. తండ్రిగా తన బాధ్యతను నిర్వర్తించేందుకు రణ్‌బీర్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారట. ప్రస్తుతం నటిస్తున్న సినిమాలు త్వరగా పూర్తి చేసి, కొద్ది రోజుల పాటు కొత్త సినిమాలేవీ ఒప్పుకోకుండా..పుట్టబోయే బిడ్డను చూసుకోవాలని నిర్ణయించుకున్నారట. బిడ్డ బాగోగులు చూసుకునేందుకు షూటింగ్‌ల నుంచి చిన్న విరామం తీసుకుంటున్నాడు రణ్‌బీర్. అటు ఆలియా భట్ కూడా ప్రెగ్నెన్సీ వల్ల రెండు సినిమాల షూటింగ్స్ మధ్యలోనే వదిలేసింది. వీటిలో దర్శకుడు కరణ్ జోహార్ రూపొందిస్తున్న 'రాఖీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ' సినిమాతో పాటు సంజల్ లీలా భన్సాలీ 'బైజు భవరా' అనే మూవీ ఉంది. ఆలియా ఈ సినిమాలను పూర్తి చేసి వచ్చేప్పటి దాకా బిడ్డ సంరక్షణ బాధ్యతలు రణ్‌బీర్ వహిస్తాడని ఈ స్టార్స్ సన్నిహితులు తెలిపారు. రణ్‌బీర్ కపూర్ ప్రస్తుతం సందీప్ వంగా దర్శకత్వంలో 'యానిమల్' చిత్రంలో నటిస్తున్నాడు.

## కన్నడ దర్శకుడితో..



'ఆచార్య', 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాల తర్వాత కెరీర్ గ్యాప్ రాకుండా వరుసగా సినిమాలు లైనప్ చేసుకుంటున్నారు స్టార్ హీరో రామ్ చరణ్. ఆయన ఇటీవలే 'ఉప్పెన' దర్శకుడు బుచ్చిబాబుతో ఓ సినిమాను ప్రకటించారు. ప్రస్తుతం రామ్ చరణ్ శంకర్ దర్శకత్వంలో తన 15వ సినిమా రెగ్యులర్ చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఈ చిత్ర షూటింగ్ ఏపీలోని కర్నూలు, రాజమండ్రి తదితర ప్రదేశాల్లో జరుపుకుంటున్నది. ఈ సినిమా చేస్తూనే రామ్ చరణ్ మరో కొత్త చిత్రానికి అంగీకారం తెలిపారట. కన్నడ దర్శకుడు నర్తన్ చెప్పిన కథ నచ్చిన చరణ్ ఈ సినిమా చేసేందుకు ఓకే చెప్పినట్లు సమాచారం. నర్తన్ 'మఫ్టీ' అనే బ్లాక్‌బస్టర్ మూవీని తెరకెక్కించి కన్నడ పరిశ్రమలో ప్రతిభ గల దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించిన ఈ సినిమా అతనికి గుర్తింపు తీసుకొచ్చింది. పాన్ ఇండియా ట్రెండ్ నడుస్తున్న ఈ టైమ్‌లో దర్శకులు పరిశ్రమలకు అతీతంగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తున్నారు. 'కేజీఎఫ్' తర్వాత కన్నడ దర్శకులపై మన స్టార్ హీరోలకు నమ్మకం బాగా పెరిగింది. ఈ క్రమంలోనే చరణ్ నర్తన్ మూవీకి అంగీకారం తెలిపారని అనుకోవచ్చు.


WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9100357326
navataramtelugudaily@gmail.com


# తునివు X వరిసు

కోలీవుడ్ స్టార్స్ అజిత్, విజయ్ సంక్రాంతి రేసుకు సన్నద్ధమవుతున్నారు. ఈ ఇద్దరు హీరోల సినిమాలు బాక్సాఫీస్ దగ్గర పోటీ పడటం ఇదే తొలిసారి కావడం విశేషం. అజిత్ హీరోగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'తునివు', విజయ్ ట్కస్టైలిష్ డ్రామా 'వరిసు' పొంగల్ రేసుకు రెడీ అవుతున్నాయి. 'తునివు' సినిమాను దర్శకుడు హెచ్ వినోద్ రూపొందిస్తున్నారు. ఇందులో అజిత్ ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు సమాచారం. మంజు వారియర్ నాయికగా నటిస్తున్నది. తాజాగా ఈ సినిమా బ్యాంకాక్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. దీంతో చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. 'వరిసు' సినిమా విషయానికొస్తే టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్నారు. తెలుగులో 'వారసుడు' పేరుతో తెరకెక్కిస్తున్నారు. దర్శకుడు వంశీ పైడిపల్లి ద్విభాషా చిత్రంగా రూపొందిస్తున్నారు. రష్మిక మందన్న నాయికగా నటిస్తున్నది. భారీ స్కేల్‌లో శరవేగంగా ఈ సినిమా షూటింగ్ జరుపుతున్నారు. విజయ్, అజిత్ కెరీర్‌లలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ రెండు చిత్రాల మధ్య పోటీ సినీ ప్రియుల్లో ఆసక్తి కలిగిస్తున్నది.





# అనుష్క సవాలు విసిరితే

చాలెంజింగ్ రోల్స్ చేయడం అందాల తార అనుష్కకు అలవాటే. బలమైన కథలో శక్తిమంతమైన క్యారెక్టర్ సవాలు విసిరితే స్వీకరించేందుకు ఆమె ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. 'అరుంధతి', 'వేదం', 'సైజ్ జీరో' వంటి ఎన్నో చిత్రాల్లో ఆమె సాహసోపేతమైన క్యారెక్టర్స్ ఎంచుకుంది. ప్రస్తుతం అనుష్క తన 48వ చిత్రంలో నటిస్తున్నది. ఈ సినిమాలోనూ ఈ తార ఒక ఇంపార్టెంట్ పాయింట్‌ను డిస్కస్ చేస్తున్నదట. సరోగసీ అంశం చుట్టూ ఈ చిత్ర కథ ప్రధానంగా ఉంటుందని సమాచారం. యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాకు మహేష్ బాబు దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ పోలిశెట్టి హీరోగా కనిపించనున్నారు. ఈ చిత్రంలో అనుష్క అన్విత రవళి శెట్టి అనే మధ్య వయస్కురాలైన చెఫ్ పాత్రను పోషిస్తున్నది. చిత్రీకరణ తుది దశకు చేరుకున్న ఈ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ సినిమా తర్వాత అనుష్క మరికొన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్నట్లు సమాచారం.